“చెప్పండి, మీరు కోరుకున్నంత ఆహారం మరియు పానీయాలతో మీరు సుఖంగా జీవించడం లేదా? నేను మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను చూశాను, ఆయన వద్ద (ఇంటిలో) కడుపు నింపుకోవడానికి తక్కువ నాణ్యత గల ఖర్జూరం కూడా దొరకలేదు

అన్’ను’మాన్ ఇబ్న్ బషీర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “చెప్పండి, మీరు కోరుకున్నంత
ఆహారం మరియు పానీయాలతో మీరు సుఖంగా జీవించడం లేదా? నేను మీ ప్రవక్త సల్లల్లాహు
అలైహి వ సల్లంను చూశాను, ఆయన వద్ద (ఇంటిలో) కడుపు నింపుకోవడానికి తక్కువ నాణ్యత గల ఖర్జూరం కూడా దొరకలేదు.
[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఇందులో అన్-నుమాన్ ఇబ్న్ బషీర్ రదియల్లాహు అన్హు ప్రజలకు వారి ఆశీర్వాదాలను గుర్తుచేస్తున్నారు; వారు కోరుకున్నంత ఎక్కువ ఆహారం మరియు పానీయాలను భుజిస్తూ ఉన్నారు. తరువాత ఆయన, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థితిని, ఆకలి కారణంగా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం కడుపు నింపుకోవడానికి – నాణ్యమైన ఖర్జూరాల మాట అటుంచి – కనీసం నాణ్యతలేని ఖర్జూరం కూడా ఆయనకు దొరకలేదు అని వివరిస్తున్నారు.

http://sunnah.global/hadeeth/te/show/4244